# Visit of Shri V. Muraleedharan, Minister of State for External Affairs to the Republic of The Gambia (1-3 November 2021)

November 05, 2021

---

# విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ వి. మురళీధరన్ రిపబ్లిక్ ఆఫ్ గాంబియా పర్యటన (1-3 నవంబర్ 2021)

నవంబర్ 05, 2021

1. విదేశీ వ్యవహారాలు మరియు పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి (ఎంఒఎస్) శ్రీ వి. మురళీధరన్, 2021 నవంబర్ 1-3 తేదీల్లో రిపబ్లిక్ ఆఫ్ గాంబియాలో పర్యటించారు. 2019 జూలై 30 నుంచి ఆగస్ట్ 1 మధ్య రాష్ట్రపతి శ్రీ రామ్ నాథ్ కోవింద్ గాంబియాకు జరిపిన మొట్టమొదటి అధికారిక పర్యటనకు కొనసాగింపుగా ఎంఒఎస్ తాజా పర్యటన చోటుచేసుకుంది. ఈ పర్యటన సందర్భంగా, గాంబియా అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ అడామా బారోను ఎంఒఎస్ కలుసుకున్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారంతో పాటు మొత్తం ద్వైపాక్షిక సంబంధాలపై విదేశీ వ్యవహారాలు, అంతర్జాతీయ సహకారం మరియు గాంబియా ప్రవాసీయుల మంత్రి డా. మమాడౌ తంగారాతో ఎంఒఎస్ చర్చలు జరిపారు. ఈ పర్యటన సందర్భంగా ఎంఒఎస్, గాంబియా నేషనల్ అసెంబ్లీ స్పీకర్ Ms. మారియం జాక్-డెంటన్‌ను, అలాగే ఉన్నత విద్య, రీసెర్చ్ మరియు టెక్నాలజీ శాఖ మంత్రి శ్రీ బండారా జూఫ్‌ను కూడా కలుసుకున్నారు. భారత్ మరియు గాంబియా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం అలాగే అభివృద్ధి భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించుకోవాలన్న పరస్పర ఆకాంక్ష వ్యక్తమైంది.

2. ఈ పర్యటన సందర్భంగా రెండు ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. దౌత్య ఇంకా అధికారిక పాస్‌పోర్ట్ కలిగి ఉన్న వారికి వీసా మినహాయింపుపై ఒప్పందం, అలాగే భారత్ మరియు గాంబియా మధ్య సహకారానికి సంబంధించి సాధారణ కార్యాచరణ ఒప్పందాలు ఇందులో ఉన్నాయి. గాంబియా అభ్యర్థన మేరకు, డయాలసిస్ మెషీన్ల కొనుగోలు కోసం 5,00,000 డాలర్ల విలువైన గ్రాంట్‌ను తిరిగి అందిస్తున్నట్లు ఈ పర్యటన సందర్భంగా ప్రకటించారు. 75వ భారత స్వాంతంత్ర్య దినోత్సవానికి గుర్తుగా, ఈ పర్యటనలో విదేశీ వ్యవహారాలు, అంతర్జాతీయ సహకారం మరియు గాంబియా ప్రవాసీయుల మంత్రి డా. మమాడౌ తంగారా అలాగే ఎంఒఎస్‌లు, స్మారక స్టాంప్‌కు సంబంధించిన డిజైన్‌ను ఉమ్మడిగా విడుదల చేశారు.

3. భారతీయ రుణ సదుపాయం (ఎల్ఓసీ) కింద పశ్చిమ ఆఫ్రికాలో నిర్మించిన చిరస్మరణీయ ప్రాజెక్టుల్లో ఒకటైన గాంబియాలోని బాంజుల్‌లో ఉన్న నేషనల్ అసెంబ్లీ భవన సముదాయాన్ని ఎంఓఎస్ సందర్శించారు. భారతీయ ఎల్ఓసీతో ప్రస్తుతం పనులు జరుగుతున్న మరో రెండు ప్రాజెక్టులను కూడా ఆయన సందర్శించారు. విద్యుదీకరణ విస్తరణ ప్రాజెక్టు అలాగే గ్రేటర్ బాంజుల్ ప్రాంతంలో ఆస్బెస్టాస్ నీటి పైపుల స్థానంలో యూపీవీసీ పైపుల మార్పిడికి సంబంధించిన నీటి ప్రాజెక్టులు ఇందులో ఉన్నాయి. వీటితోపాటు, కాట్చికలీ మ్యూజియం ఇంకా గాంబియా యూనివర్సిటీ నిర్మాణ ప్రదేశాన్ని కూడా ఆయన సందర్శించారు. ఈ ప్రాజెక్టును గాంబియా ప్రభుత్వం చేపట్టగా, భారతీయ కంపెనీ నిర్మిస్తోంది.

4. గాంబియాలో దాదాపు 1,600 మంది భారతీయులు నివశిస్తున్నారు. ఈ సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ వాళ్లంతా ఎక్కువగా ట్రేడర్లు ఇంకా వ్యాపారస్తులు. ఈ పర్యటన సందర్భంగా భారతీయ వర్గాలతో ఎంఓఎస్ సంభాషించారు. మొత్తంమీద, ఈ పర్యటన గాంబియాతో మన ద్వైపాక్షిక సంబంధాలను మరింత వైవిధ్యభరితంగా మార్చుకోవడానికి అలాగే విస్తృతం చేసుకోవడానికి తగిన బాటలు వేసింది.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 05, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.